విశాలాంధ్ర

# ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

**విశాలాంధ్ర-మదనపల్లి :**మదనపల్లె శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం నిర్వహించిన ఈ శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ భాష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో జ్ఞానాంబిక కళాశాల ముందు ఉండడం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ ఆర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి అరబిందో కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 200 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. వీరికి కంటి పరీక్ష, కాట్రెక్ట్ ఎవల్యూషన్, డయాబెటిక్ రెటినోపతి, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 25 మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక కాగా వీరికి తిరుపతిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో



డాక్టర్ రచన, క్యాంపు కోఆర్డినేటర్ కె వినోద్ కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

Date: 22/07/2024, Edition: 100(Kadapa), Page: 6
Source : https://epaper.visalaandhra.com/

సాక్షి

# ఉచిత కంటివైద్య శిబిరానికి స్పందన

## 250 మందికి కంటి పరీక్షలు

మదనపల్లె : తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆస్పత్రి సహకారంతో పట్టణంలోని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం కళాశాల ఆవరణలో వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రారంభించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో జ్ఞానాంబిక కళాశాల సేవలు అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ మాట్లాడుతూ...ఉచిత వైద్యశిబిరంలో 250 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. వీరికి విజన్‌టెస్ట్, కేటరాక్ట్ ఎవల్యూషన్, డయాబెటిక్ రెనోపతి, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారన్నారు. ఇందులో 25 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారని, వీరికి తిరుపతిలో ఉచితంగా శస్త్రచికిత్స చేయిస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్.రచన, క్యాంప్ కోఆర్డినేటర్ వినోద్‌కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

22/07/2024 | Annamaiah(Madanapalle) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

**విద్యాసంస్థలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలి** : **మదనపల్లి విద్య** : విద్యాసంస్థలు సామాజిక కార్యక్రమాలు నిర్వహణలో ముందుండాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. ఆదివారం శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో తిరుపతికి చెందిన అరబిందో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలు చదువే కాకుండా యువతలో సామాజిక స్పృహ పెంచేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్‌ను ఆయన అభినందించారు. ఈ వైద్యశిబిరానికి 200 మంది కంటి జబ్బులు ఉన్నవారు రాగా వారికి పరీక్షలు చేశారు. వీరిలో 25 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు. తిరుపతిలో ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపల్ రమాదేవి, వైద్యురాలు రచన, శిబిరం సమన్వయకర్త వినోద్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

Date : 22/07/2024 EditionName : ANDHRA PRADESH( ANNAMAYYA ) PageNo :

# ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

మదనపల్లి టౌన్, జూలై 21: స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల, అరవింద్ కంటి ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో జ్ఞానాంబిక విద్యా సంస్థలు ముందు నిలవడం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ ఆర్. గురుప్రసాద్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరానికి 200 మంది ప్రజలు హాజరుకాగా వారికి విజన్ టెస్ట్, కాటరాక్ట్ ఎవాల్యూషన్, డయాబెటిక్ రెటినోపతి, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అందులో 25 మందిని ఉచిత కంటి శస్త్రచికిత్సలకు వైద్యులు ఎంపిక చేశారన్నారు. 25 మందికి తిరుపతిలోని అరవింద్ కంటి ఆస్పత్రిలో శస్త్రచికిత్సలు చేయించి తిరిగి మదనపల్లెలో వారి నివాసాలకు చేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రచన, క్యాంపు కోఆర్డినేటర్ వినోద్‌కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత కంటివైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!



ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని

# సద్వినియోగం చేసుకున్న ప్రజలు

**మదనపల్లి జులై 21 (ప్రభన్యూస్) :** శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని కళాశాల కరెస్పాండంట్ ఆర్ గురుప్రసాద్ తెలిపారు . వైద్య శిబిరానికి విశేషస్పందన లభించిందన్నారు.ఆదివారం నిర్వహించిన ఈ శిబిరాన్ని ముఖ్య అతిథి ఎమ్మెల్యే షాజహాన్ భాషా ప్రారంభించారు. ఆయన కు గురుప్రసాద్ పుష్ప గుచ్చం అందచేసి స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో జ్ఞానాంబిక కళాశాల ముందు ఉండడం అభినందనీయమన్నారు. అనంతరం కరస్పాండెంట్ ఆర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి అరబిందో కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో పలు ప్రాంతాల నుండి 200 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. వీరికి విషన్ టెస్ట్, క్యాటారక్ట్ ఎవల్యూషన్, డయాబెటిక్ రెటినోపతి, స్క్రినింగ్ పరీక్షలు నిర్వహించారని, ఇందులో 25 మంది శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రచన, క్యాంపు కోఆర్డినేటర్ కె వినోద్ కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘువేంద్ర పాల్గొన్నారు.

వార్త

# ఉచిత కంటివైద్య శిబిరానికి విశేష స్పందన



మదనపల్లెటౌన్, జూలై 21 ప్రభాతవార్త :

మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం నిర్వహించిన ఈ శిబిరానికి ముఖ్య అతిథి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో జ్ఞానాంబిక కళాశాల ముందు ఉండటం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ గురుప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో 200మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 25మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక కాగా వీరికి తిరుపతిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నామన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రచన, క్యాంపు కోఆర్డినేటర్ వినోద్‌కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్రలు పాల్గొన్నారు.